ఓసీపీ -2 ప్రాజెక్ట్ విస్తరణ పనుల వద్ద నిరసన చేస్తున్న రాజాపూర్ గ్రామస్తులు

ఓసీపీ-2 బ్లాస్టింగ్‌లతోనే పగుళ్లు

- కలెక్టర్‌కు తప్పడు సమాచారమిచ్చారు
- అధికారులపై రాజాపూర్ గ్రామస్తుల ఆగ్రహం

రామగిరి మార్చి 16: సింగరేణి అధికారుల తీరుపై రాజాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వారు ఆదివారం ప్రాజెక్ట్ వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ నిర్వహించే బ్లాస్టింగులతో మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి రాజాపూర్ గ్రామం వద్ద రోడ్డు కుంగుబాటుకు గురైతే దానిని సింగరేణి అధికారులు వక్రీకరించి భూకంపం మూలంగా వచ్చిన పగుళ్లుగా కలెక్టర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని గ్రామస్తులు ఆరోపించారు. ఇదే నిజమైతే మంథని నియోజక వర్గంలో ఎక్కడా లేని పగుళ్లు ఓసీపీ- 2కు చేరువుగా ఉన్న రాజాపూర్‌లోనే ఎందుకు సంభవించిందో సింగరేణి అధికారులు బదులివ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామం క్వారీకి దగ్గర లేనపుడు, గ్రామంలో రాళ్ళు పడనపుడు బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో సింగరేణి అధికారులు సెక్యూరిటీ సిబ్బందిని రాజాపూర్ గ్రామంలో ఎందుకు ఉండనిస్తున్నారో ప్రజలకు తేల్చి చెప్పాలన్నారు. సింగరేణి అధికారులు రాజాపూర్ గ్రామస్తులకు ఇబ్బందులు కలిగించడంతో పాటు గ్రామ సందర్శనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు సైతం తప్పుడు నివేదికలను అందించారని ఆరోపించారు.దీనిపై ఎలాంటి విచారణ జరపకుండా కలెక్టర్ కూడా సింగరేణి అధికారులు చెప్పిందే నిజమనుకోవడాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. జిల్లా పాలనాధికారే ఇలా వ్యవహరిస్తే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాజాపూర్‌ను పూర్తిస్థాయిలో నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలని కోరారు.

ఆటో నడుపుతున్న పుట్ట మధూకర్

పరామర్శ

కమాన్ పూర్, మార్చి 16: మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త జంగిలి రవీందర్, పిడుగు మల్లయ్య మృతి చెందగా బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. అలాగే ఇటీవల వివాహం జరిగిన కుంభం అనిల్, శిరీష, ఇరుగురాల మాధురి, వెంకటేశ్‌లను ఆశీర్వదించారు. అనవేన నర్సయ్య నూతన గృహ ప్రవేశం చేయగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్,యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, నాయకులు కొండా వెంకటేష్, నీలం శ్రీనివాస్, పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీశ్, పవన్ ,సాయి , తోట రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆటో నడిపిన పుట్ట

పెంచికల్ పేటకు వచ్చిన మంథని మాజీ ఎమ్మెలే పుట్ట మధూకర్ అటువైపుగా ఆటోలో వెళ్తున్న తన అభిమాని చూసి ఆగడంతో పలకరించారు. అనంతరం తన అభిమాని ఆటో నడుపుకుంటూ వివిధ కుటుంబాలను పరామర్శించారు. ఆటో డ్రైవర్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల జీవితాలతో చెలగాట మాడుతోందని ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమం కోసం పోరాడుతామని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పాత బావులు..ప్రాణాధారం

కోనరావుపేటలో నిర్మించిన పాత బావికి అమర్చిన కనెక్షన్లు

జూలపల్లి, మార్చి 16 : మండలంలో దాదాపు 60 ఏండ్ల కిందట తవ్విన బావులు నేటికీ ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. కరువు కాటకాలు వచ్చినా, ఎండ తీవ్రత ఎక్కువైనా తడారుతున్న గొంతులకు జీవనాధారంగా మారుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటినా ఆ బావులు పుష్కలంగా తాగునీరు అందిస్తూ దాహం తీర్చుతున్నాయి. ఆనాటి ప్రభుత్వాలు భవిష్యత్ అవసరాలు గుర్తించి గ్రామానికి ఒకటి నుంచి 3 దాకా సామాజిక బావులు తవ్వించాయి. గ్రామాల్లో 365 రోజులు నీటి కొరత లేకుండా ఆ పాత బావులు తాగునీరు అందిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చేదబావులు, చేతి పంపుల్లో క్రమ క్రమంగా మంచినీరు సక్రమంగా అందక అడుగంటి పోతున్నాయి. ఈ క్రమంలో జూలపల్లి, తేలుకుంట, కోనరావుపేట, వెంకట్రావ్‌పల్లి, పెద్దాపూర్, కీచులాటపల్లి తదితర గ్రామాల్లో కొంత మంది సామాజిక బావులపై ఆధారపడుతూ దాదాపు 15 నుంచి 20 కరెంట్ మోటర్ల చొప్పున అమర్చుకుని తాగునీటికి వాడుకుంటున్నారు. ఏండ్లు గడుస్తున్నా సామాజిక బావుల్లో నీరు సమృద్ధిగా లభించడంతో ధీమాగా ఉంటున్నారు. పాత బావుల్లో పూడికతీత పనులు చేపట్టిన్నట్లయితే విపత్కర పరిస్థితుల్లో మంచినీటి కొరత ఉండదని పలువురు పేర్కొంటున్నారు.

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఓదెల, మార్చి 16: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఉగాది పర్వ దినం సమీపిస్తుండడంతో ఆలయానికి భక్తుల రాక పెరుగుతుంది. ఆదివారం తెల్లవారుజాము వరకే ఆలయ పరిసరాలు భక్తులతో నిండి ఉన్నాయి..

ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడండి

గోదావరిఖని, మార్చి 16: రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గవద్దని, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ సీఎండీని కోరారు. సంస్థలో మనమే సలహాలు ఇచ్చే దశలో ఉన్నామని, 60ఏళ్లు దాటిని వారిని ఇతర విభాగాల్లో పనిచేసి మనపై పెత్తనం చెలాయించవలసిన అవసరం లేదన్నారు. సీఎంఎస్, మైనింగ్, సెక్యూరిటీ, ఇంజినీరింగ్ విభాగాలలో సలహదారులుగా పరిపాలనలో తీసుకోని మన డబ్బులు వృధా చేయడం, మన ఆత్మగౌరవాన్ని ఇతరుల కళ్ళ ముందు పెట్టవద్దన్నారు. సలహాదారుల కోసం జారిచేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు.

గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం

అంతర్గాం, మార్చి 16: మండలంలోని గోదావరి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని ఎస్.ఐ వెంకటస్వామి తెలిపారు. మృతుడే 35 నుంచి 40 ఏళ్లలోపు వయసు ఉంటుందనీ, మంచిర్యాల లేదా నస్పూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నామని తెలిపారు. ఆచూకీ తెలిస్తే 8712656527 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

హుస్సేన్‌మియా వాగులో ఎక్స్‌కవేటర్‌తో ట్రాక్టర్లలో అక్రమంగాతరలిస్తున్న ఇసుక

పట్టపగలే తోడేస్తున్నారు

- అభివృద్ధి పనులపేరిట ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు

కాల్వశ్రీరాంపూర్, మార్చి16: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. అభివృద్ధి పనుల పేరిట ఎక్స్‌కవేటర్ల సాయంతో వాగులోని ఇసుకను పట్టపగలే తోడేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కాల్వశ్రీరాంపూర్ మండలంలో నీరు లేకపోవడంతో మానేరు, హుస్సేన్‌మియా వాగులు ఎడారిని తలపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన ఇసుకాసురులు గత నాలుగు రోజుల నుంచి మండల కేంద్రంతోపాటు పెద్దరాత్పల్లి, మంగపేట, పెగడపల్లి, గంగారంలోని హుస్సేన్ మియా వాగుతోపాటు, మొట్లపల్లి, మీర్జంపేట, కిష్టంపేటలోని మానేరు వాగులోంచి దాదాపు వందకు పైగా ట్రాక్టర్ల ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. సంబంధిత మైనింగ్, రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుకను అక్రమంగా మొట్లపల్లి, కిష్టంపేట, మీర్జంపేట నుంచి పెద్దపల్లికి తరలించి.. అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా లారీల్లో వివిధ పట్టణాలకు తరలిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇసుక ట్రాక్టర్లతో వచ్చే దుమ్ముధూళి భరించలేక పోతున్నామని, జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ జగదీశ్వర్‌రావును వివరణ కోరగా, కేవలం ప్రభుత్వ పనులకు మాత్రమే ఇసుక తరలింపునకు అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒగ్గు డోలు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శ్రీనుబాబు

ఒగ్గు డోలు శిక్షణ శిబిరం ప్రారంభం

మంథని రూరల్, మార్చి 16: మండలంలోని నాగెపల్లిలో భాషా సాంస్కృతిక శాఖ, శ్రీ మల్లికార్జున ఒగ్గు డోలు శిక్షణ శిబిరాన్ని శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 21 రోజుల పాటు ఒగ్గు డోలుపై శిక్షణ ఇవ్వనున్నారు. సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ.. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొంది ఉత్తమ కళాకారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రధాన శిక్షకుడు రమేష్, ఉస్మానియా యూనివర్సిటీ ఒగ్గు కథ విభాగంలో డాక్టరేట్ పొందిన కావేటి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఐయిలి ప్రసాద్, పెంద్రు రమా, మహేందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని తిలక్‌నగర్ వద్ద రోడ్డుపై కొట్లాడుతున్న ఆంబోతులు

రోడ్లపై పశువుల వీరంగం

- భయాందోళనలో ప్రజలు
- బల్దియాలో బందెల దొడ్డి ఉన్నట్టా..? లేనట్టా...?

కోల్‌సిటీ, మార్చి 16: పేరుకే నగరం కానీ... ఎక్కడ చూసినా రోడ్లపై పశువులు, శునకాలు ప్రజలకు నరకం చూపుతున్నాయి. గోదావరిఖని తిలక్‌నగర్ సమీపంలో రెండు ఆంబోతుల కొట్లాట ప్రజల ప్రాణాల మీదకు వచ్చినంత పనైంది. హఠాత్తుగా రోడ్డుపై తచ్చాడిన ఈ ఆంబోతులు దాదాపు గంట సేపు వీరంగం సృష్టించాయి. ఒకటికొకటి భీకరంగా పోట్లాడుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అప్పటిదాకా బయట ఉన్న జనమంతా ఇళ్లలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. అటుగా వెళ్తున్న వాహన చోదకులు ప్రాణాలతో హడలెత్తిపోయారు. గంట పాటు స్థానికులు హైరానా పడ్డారు. తర్వాత ఒకరిద్దరు సాహసించి వాటిపై నీళ్లు చల్లడంతో శాంతించి వెళ్లిపోయినట్లు తెలిపారు. గతంలో కూడా ఇదే తిలక్‌నగర్‌లో ఆంబోతుల కొట్లాటలో పలువురు గాయపడిన సంఘటనలూ ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబర్ 13న నగర పాలక సంస్థ అధికారులు రోడ్లపై ఉన్న పశువులను స్థానిక బందెల దొడ్డికి తరలించారు. వాటి నిర్వహణ భారంగా భావించి కొద్ది రోజులకే మళ్లీ వాటిని రోడ్లపైకి వదిలారు. దీనితో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తినా పట్టించుకోవడం లేదు. రోడ్లపై తిరిగే పశువులను బంధించడానికి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బందెల దొడ్డి ఇప్పుడు ఉన్నట్టా..? లేనట్టా..? లేక పోయేది ప్రజల ప్రాణాలే కదా అని నిర్లక్ష్యం చేస్తున్నారా..? అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి మొదలు తిలక్‌నగర్, జవహర్‌నగర్, విఠల్‌నగర్, రమేశ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా రోడ్లపైనే మూగజీవాలు తచ్చాడడం వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రతకు ఆంబోతుల పోట్లాటలు తరచూ జరుగుతాయని అంటున్నారు. శునకాలు, వానరాలు, ఆంబోతులు ఇలా రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్నా పట్టించుకోని కార్పొరేషన్ అధికారుల బాధ్యతా రాహిత్యంతో ప్రాణసంకటంగా మారుతుందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ రాజు

సైబర్ నేరాలపై అవగాహన

ముత్తారం, మార్చి 16: ఓడేడ్‌లో మంథని సీఐ రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వినియోగంతో జరిగే నష్టాలు, సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఏమైనా అవసరం ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలనారు. ఇక్కడ ముత్తారం ఎస్ఐ నరేశ్ , పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జ్ఞాన మాల కార్యక్రమం

కమాన్ పూర్, మార్చి 16: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, తోట రాజ్ కుమార్, బొమ్మగాని అనిల్ గౌడ్, ఎలాబోయిన రామ్మూర్తి, శ్రీనివాస్, కొమ్ము సమ్మయ్య, బొమ్మిడి రాములు,రాజయ్య పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 16: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలోని కాకతీయ జూనియర్ కళశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనతో భవిష్యత్‌కు బాటగా మరిన్ని ఫలితాలు సాధిస్తారన్నారు. ఇక్కడ ఏఐఎస్ఎఫ్ నాయకులు అర్నకొండ సాయి ఆజాద్, మాతంగి సాగర్, ధనాల ఉదయ్, మిట్టపల్లి రిత్విక్, ఎల్కపల్లి వెంకటసాయి, సాయి అనుప్, నల్ల అచ్చుతన్ ఉన్నారు.

ఉత్పత్తి లక్ష్య సాధనపై అభినందనలు

గోదావరిఖని, మార్చి 16: సింగరేణి ఆర్జీ-1 పరిధి ఓసీపీ 5లో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఉద్యోగులకు ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమాబుర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 36లక్షల టన్నులను15 రోజుల ముందుగానే సాధించడం హర్షనీయమన్నారు. ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు జీఎం అభినందనలు తెలిపారు.

అదృశ్యమై.. శవమై తేలి

కమాన్‌పూర్, మార్చి 16: సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ (రేగడి మద్దికుంట) గ్రామానికి చెందిన సింగరేణి రిటైడ్ ఉద్యోగి నముండ్ల లక్ష్మయ్య (73) అదృశ్యమవగా రొంపికుంటలోని ఓ వ్యవసాయ బావిలో శవమై తేలాడు. వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖనిలోని 7ఎల్ఈపీ గనిలో కార్మికుడిగా పని చేస్తూ 2013లో విరమణ పొందాడు. అనంతరం స్వగ్రామమం అల్లీపూర్‌లో స్థిరపడ్డాడు. ఇటీవల అతని భార్య మరణించడంతో అల్లీపూర్ నుంచి కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటలోని కూతురు పులిపాక పుష్ప ఇంటికి ఇటీవల వచ్చాడు. ఈ నెల 11న సాయంత్రం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి లక్ష్మయ్య బయటికి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు కమాన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆదివారం రొంపికుంట గ్రామ శివారులోని ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలో శవమై తేలాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కొట్టె ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్ష అనంతరం ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు

విశ్వభారతిలో సెమ్స్ ఒలింపియాడ్ పరీక్ష

జ్యోతినగర్, మార్చి 16: ఎన్టీపీసీలోని విశ్వభారతి హైస్కూల్లో ఆదివారం సెమ్స్ ఒలింపియాడ్ జాతీయ స్థాయి సెకండ్ లెవెల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు విశ్వభారతి పాఠశాలతో పాటు నవోదయ, సెయింట్ జోసెఫ్, ప్రగతి హైస్కూల్, స్పందన, గుడ్ మార్నింగ్, కృష్ణవేణి, ఇతర పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పరీక్ష పత్రాన్ని సెమ్స్ ఒలింపియాడ్ రాష్ట్ర కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థుల మేధస్సును పెంపొందించేలా, అన్నిపోటీ పరీక్షలకు శిక్షణగా ఈ పరీక్ష నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందారపు యాదగిరిగౌడ్, అధ్యక్షుడు అధర్ సమ్మారావు, రామగుండం సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, జిల్లా సెక్రటరీ తిరుపతిరెడ్డి, పాఠశాల హెచ్ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనపై అభినందనలు

గోదావరిఖని, మార్చి 16: సింగరేణి ఆర్జీ-1 పరిధి ఓసీపీ 5లో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కార్మికులకు, అధికారులకు ఏఐటీయూసీ నాయకులు ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 36లక్షల టన్నులను 15 రోజుల ముందుగానే సాధించిన పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కాఇర్మకులకు , అధికారులకు అభినందనలు వ్యక్తం చేశారు. ఇక్కడ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, ఉపాధ్యాక్షుడు మాదన మహేశ్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఫిట్ కమిటీ సభ్యులు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల చెల్లింపునకు వినతి

గోదావరిఖని, మార్చి 1: సింగరేణి వ్యాప్తంగా థర్డ్‌పార్టీ కోల్ కాంప్లింగ్ మజ్దూర్ కాంట్రాక్ట్ కార్మికులకు 2024, ఏప్రిల్, మే నెల వేతనాలు చెల్లించలేదని రామగుండం నియోకవర్గ బీజేపీ నాయకులు, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కార్మికులు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి పెండింగ్ వేతనాలను ఇప్పించాలని కోరారు. ఇక్కడ బీజేపీ రామగుండం నియోకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, నాయకులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీశ్, కోడూరి రమేశ్, తదితరులు ఉన్నారు.

ధ్వజ స్తంభ పునప్రతిష్టాపనోత్సవాలు

దాసరి మనోహర్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

జూలపల్లి, మార్చి 16 : కోనరావుపేటలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ పున: ప్రతిష్టాపనోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ ధ్వజస్తంభం ప్రతిష్టించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజ స్తంభ దాత, రిటైర్డ్ ఎంఈవో బోడ రాంచంద్రారెడ్డిని సన్మానించారు. ఆలయ నిర్వాహకులు గ్రామస్తులకు అన్న సంతర్పణ చేశారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, హైదరాబాద్ సీఐ ఆవుల రాజయ్య, మాజీ సర్పంచులు కూసుకుంట్ల మంగ, దారబోయిన నరసింహం, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, ఆవుల రామయ్య, కత్తెర్ల రాయమల్లు, ఆవుల పోశాలు, బూస పర్శరాములు, కత్తెర్ల తిరుపతి, దాడి చంద్రయ్య, దాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు

జూలపల్లి, మార్చి 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సెస్సీ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో సరస్వతి తెలిపారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 దాకా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్ర వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కల్పిస్తున్నామని వివరించారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా దేవేందర్, డీవోగా సత్యం వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అనివార్య కారణాలతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షలకు విద్యార్థులను అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయండి

వినతిపత్రం ఇస్తున్న భూ నిర్వాసితులు

జ్యోతినగర్, మార్చి 16: ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను ఎన్టీపీసీ భూ నిర్వాసితులు కోరారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్‌హౌజ్‌లో ఎస్సీ కమిషన్ సభ్యుడిని నిర్వాసితులు ఆదివారం కలిశారు. నాడు ఎన్టీపీసీకి భూములను ధారదత్తం చేసిన నిర్వాసితులకు యాజమాన్యం ఇచ్చిన హామీని విస్మరిస్తూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ఉద్యోగ అవకాశాలను ఇప్పించేలా కృషి చేయాలని వారు కోరారు. ఇక్కడ భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు బయ్యపు ప్రభంజన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అజీమ్, రంగారెడ్డి, రాములు, రాజయ్య, శంకరయ్య, సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

కోల్‌సిటీ, మార్చి 16: జీవో 69 సవరించి మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులకు 25 శాతం వేతనాలు పెంచాలని కోరుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ పంపించారు. మార్చి 31తో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కాల పరిమితి ముగుస్తుందని, దీనితో సీడీఎంఏ నుంచి జీవో69 జారీ చేయగా, 30,955 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపునకు పరిపాలన మంజూరు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయనీ, మరో ఏడాది పాటు కొనసాగవచ్చని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంతోషించేలోగా నెలనెల వేతనాల్లో కోత విధించడం సమంజసం కాదన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు.

జ్వరంతో మహిళ మృతి

కాల్వశ్రీరాంపూర్, మార్చి16: మొట్లపల్లికి చెందిన ఆసియాబేగం(36) డెంగీ జ్వరంతో ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఆసియా బేగం నాలుగు రోజులుగా విషజ్వరంతో బాధపడుతున్నది. స్థానికంగా వైద్యం చేయించుకున్నా నయం కాలేదు. జమ్మికుంటలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకున్న నయం కాకపోవడంతో, కుటుంబ సభ్యులు కరీంనగర్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు ఖాలీద్ , కుమార్తె సపూర ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

పెద్దపల్లి రూరల్, మార్చి 16: కొత్తపల్లిలో చెరుకు పద్మజ- మహేందర్‌రెడ్డి దంపతులు వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం గ్రామంలోని వితంతువులు, ఒంటరి మహిళలు, పురుషులు, దివ్యాంగులు 80 మందికి చీరలు, పంచెలు అందజేశారు. ఇటీవల గ్రామానికి చెందిన ఎలబోతారం చంద్రయ్య మృతి చెందగా ఆయన భార్య దుర్గమ్మకు రూ.10వేలు అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం

రామగిరి మార్చి 16 : సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో ఎస్ఎస్. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప